# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 18 | అక్టోబర్ | 2023 | పేజీలు : 12






6 లో

కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు- పాల్గొన్న కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి



# మూడోసారీ గులాబీదే అధికారం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతం కంటే భిన్నంగా ఫలితాలు
- మా ఫథకాలను కాంగ్రెస్సే కాపీ కొట్టింది
- మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** రాష్ట్రంలో మూడోసారీ బిఆర్ఎస్‌దే అధికారమని, కేసీఆర్ హ్యాట్రిక్ సిఎం కాబోతున్నారని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. ఖమ్మంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థులతో కలిసి మంత్రి మాట్లాడారు. గడచిన ఐదేళ్ల ప్రజలు మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీలో చూశారు. 2014, 18 ఎన్నికల లాగా కాకుండా ఇప్పుడు అందుకు భిన్నంగా బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుంది. రాష్ట్రంలో అన్ని సర్వేలు, మేధావులంతా సీఎంగా కేసిఆర్ మూడవసారి విజయం సాధిస్తారని ఇప్పటికే వెల్లడించారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సీట్లు గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలుసు, 2లో..



## నా బలం ప్రజలు.. కార్యకర్తలే..

24వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ

7 లో



## మీ నాయన, తాతా ఉన్నా బీఆర్ఎస్ నాయకులను మా పార్టీలో చేర్చుకుంటాం

-పొంగులేటి హాట్ కామెంట్స్

-రాయల నాగేశ్వరరావుతో భేటి

-పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** మిమ్మల్ని చూసి మేము భయపడటం కాదు, మీ నాయన, తాత ఉన్నా బిఆర్ఎస్ నాయకులను మా పార్టీలో చేర్చుకుంటామని మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పువ్వాడ చేసిన వ్యాఖ్యలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు, బంధి పోటు అనే పదం వాడే హక్కు ఆయనకు లేదని పువ్వాడనుద్ధేశించి పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావును

మిగతా 2లో..

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

- అంతర్రాష్ట్ర సరిహద్దులలో పటిష్ట నిఘా కొనసాగించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి):** పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో పటిష్ట నిఘా కొనసాగించా లని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. చెక్ పోస్టుల్లో పటిష్ట నిఘా, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై ఎలాంటి వ్యత్యాసాలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఖచ్చితంగా ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాలని చెప్పారు. నియోజకవర్గాల లోని ప్రతి పోలింగ్ స్టేషన్లో వికలాంగులకు తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు మరియు ర్యాంపులు వంటి ప్రాథమిక సౌకర్యాలు ఉండేలా చూడాలని చెప్పారు. సౌకర్యాలు కల్పనలో ఎక్కడైనా లోపాలుంటే, తక్షణమే అట్టి పోలింగ్ కేంద్రాల్లో 10 రోజులలోపు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు మరియు అంతర్రాష్ట్ర సరిహద్దులలోని ఏర్పాటు చేసిన బృందాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు 247 అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మద్యం, నగదు మరియు మాదకద్రవ్యాల రవాణాను తనిఖీ చేయాలని చెప్పారు.రిటర్నింగ్ అధికారులు, 2లో..

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

## మావోయిస్టు మృతి..





**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరంజెడ్-బండెపర అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో మద్దెడ్ ఏరియా కమిటీ ఇన్చార్జ్ డివిసిఎం నగేష్ మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. కొరంజెడ్-బండెపర అడవుల్లో మద్దెడ్ ఏరియా కమిటీ ఇన్చార్జ్ డివిసిఎం నగేష్, సెక్రటరీ ఎసిఎం బుచ్చన్న, ఎసిఎం విశ్వనాథ్, ఇతర 15-20 మంది సాయుధ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో, డిఆర్జి సంయుక్త బృందం బీజాపూర్ 2లో..

# అసహనంలో ఎస్‌బిఐ కస్టమర్స్..

**– నిలిచిన యుపిఐ సేవలు**
**– ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి):** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) దేశవ్యాప్తంగా యూపీఐ సేవల అంతరాయం ఖాతాదారుల్లో అసహనానికి దారి తీస్తోంది. ఎస్బీఐ యూపీఐ పేమెంట్స్ ఫెయిల్ కావడం, లేదంటే ఇన్ సఫీషియంట్ బ్యాలెన్స్ అన్న మెసేజ్ రావడంతో పాటు బ్యాలెన్స్ చెక్ చేసుకోవడంలో ఇబ్బందులతో (కస్టమర్లు) ఖాతాదారులు గందరగోళంలో పడి పోతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం లాంటి డిజిటల్ లావాదేవీలు చాలాసార్లు ఫెయిల్ కావడంతో కస్టమర్లలో ఆందోళన తలెత్తుతోంది. ఈ సమస్య గత రెండు మూడు రోజుల నుండి జరుగుతోంది. ఎవరు పట్టించుకోవడంలేదు. ఖాతాదారుల ఇబ్బందులను బ్యాంకు వాళ్లు ఎంజాయ్ చేస్తున్నారా? అసలు ఈ సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారంటూ ఒకరు ప్రశ్నించారు. టెక్నికల్ అప్డేట్ కోసం మూడురోజులా అంటూ మరొక యూజర్ ఎస్బీఐపై ధ్వజమెత్తారు.అయితే తమ కస్టమర్ల యూనిఫైడ్స్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) సేవల్లో ఇబ్బందులు రావచ్చని బ్యాంకు ముందుగానే ఎక్స్ ద్వారా ఒక ప్రకటన జారీ చేసింది. టెక్నాలజీని అప్డేట్ చేస్తున్నట్టు ఈ నెల 14న వెల్లడించింది. అసౌకర్యానికి చింతిస్తున్నామని, త్వరలోనే అప్డేట్ అందిస్తామని ట్వీట్ చేసింది. అయితే,ఇప్పటివరకు కొత్త అప్డేట్ ఏమీ ఇవ్వకపోవడం గమనార్హం.యూపీఐ ద్వారా చేసే డిజిటల్ పేమెంట్స్ లో గణనీయంగా పెరిగాయి. 2016 లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత పలు రెట్లు పెరిగాయి. జనవరి, 2018 లో యూపీఐ పేమెంట్ల సంఖ్య 151 మిలియన్లు ఉండగా, అంది జూన్, 2023లో 9.3 బిలియన్లకు చేరడం గమనార్హం. చాలా వరకు 'పర్సన్ టూ మర్చంట్' ట్రాన్సాక్షన్లు అధికంగా ఉన్నాయని వరల్ లైన్ పేర్కొంది. మరోవైపు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆస్తులు, డిపాజిట్లు, బ్రాంచులు, కస్టమర్లు, ఉద్యోగుల పరంగా చూస్తే దేశంలోనే అతిపెద్ద కమెర్షియల్ బ్యాంక్. ప్రస్తుతం ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వినియోగిస్తున్న ఎస్బీఐ కస్టమర్ల సంఖ్య వరుసగా 117 మిలియన్లు, 64 మిలియన్లకు చేరింది. గత ఆర్థిక ఏడాది 2023లో యోనో ద్వారా డిజిటల్ రూపంలో కొత్తగా సేవింగ్స్ ఖాతాలు తెరిచిన వారి సంఖ్య 63 శాతం పెరిగిందని బ్యాంకు వర్గాల నుండి సమాచారం.చాలా సంవత్సరాలుగా ఆన్లైన్ (యుపిఐ) పేమెంట్ లకు అలవాటు పడిన కస్టమర్లు, ప్రస్తుత పరిస్థితి వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మంగళవారం కొంతమంది ఖాతాదారులకు కొన్ని పేమెంట్ లు పాక్షికంగా పనిచేస్తున్నట్లు సమాచారం.గత కొద్దిరోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కస్టమర్లకు ఈ బాధలు తప్పించి, త్వరితగతిన టెక్నికల్ అప్డేట్ అందించి, పూర్తి స్థాయిలో ఈ బాధలనుండి విముక్తి కలిగించాలని కస్టమర్లు ముక్త కంఠంతో కోరుకుంటున్నారు.




# పీసువాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు?

**– బీఎస్పీ కొత్తగూడెం అభ్యర్థి ఎర్రా కామేష్**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల పరిధిలోని మల్లారం దాని చుట్టుపక్కల 8 గ్రామాలకు సాగునీరు అందించే పీసువాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు? మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉల్వనూర్, గంగదేవిగుప్ప, కొత్తబంజర, పాతబంజరలో పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. గ్రామస్తులతో కలిసి పీసువాగు ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ 1989లో రూ.34 లక్షలు మంజూరు చేసి 33 ఏళ్ళుగా నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికి ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.పీసువాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే మల్లారం, నర్సింహాసాగర్, లక్ష్మీదేవిపల్లి, బంజర, గుండ్లమడుగు తదితర గ్రామాల్లోని సుమారు ఐదువేల ఎకరాలకు సాగునీరు అందుతుందని,రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.గిరిజనుల పట్ల వైఖరికి పీసువాగు నిర్మాణమే నిదర్శనమన్నారు. కొత్తగూడెంలో బీఎస్పీ గెలిచిన ఆరు నెలల్లో పీసువాగు ప్రాజెక్టు పనులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కోలా మల్లికా, ముంతాజ్ పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచిన నాయకుడు కర్నాటి కృష్ణయ్య

..సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**నేలకొండపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్):** ప్రజల పక్షాన పోరాడి చరిత్రలో నిలిచిన నాయకుడు కర్నాటి కృష్ణయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు కర్నాటి కృష్ణయ్య 25వ వర్ధంతిని మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపానికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు బైరవునిపల్లి మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ జైలు జీవితం గడిపారన్నారు. జిల్లాకు సాగర్ జలాలు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, మండల నాయకులు మచ్చా రఘుపతిరావు, కర్నాటి రవీందర్, మచ్చా రేణుక, చావా గణపతి, కర్నాటి నలినిరాణి, సహాయ కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు మాలోతు అయోధ్య, రాయల మాధవరావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అధ్యక్షుడు పాలపాటి అశోక్, ఆలేటి మహేష్, నారాయణ, కాశాబోయిన అయోధ్య, తేజావత్ బాలాజీ, భూక్యరాములు, వెంకటేశ్వర్లు, చెన్నబోయిన మల్లయ్య, వల్లాలకృష్ణ, వెంకటేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## బీఎస్పీ మండల అధ్యక్షుడు గా పాయం సింగరాజు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 17 (మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సీఎం అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంపై నమ్మకంతో బహుజన రాజ్య స్థాపనలో నేను భాగస్వామిని కావాలని దృఢ సంకల్పంతో ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో పాయం సింగరాజు బీఎస్పీ పార్టీ లో చేరారు. అనంతరం జరిగిన సమావేశంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షునిగా పాయం సింగరాజు ని ఏకగ్రీవంగ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాయం సింగరాజు మాట్లాడుతూ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని బీఎస్పీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలియజేశారు. నేటి నుండి బూర్గంపహాడ్ మండలంలో బీఎస్పీ పార్టీ నిర్మాణం ప్రచారం పోరాటంలో కీలక భూమిక పోషిస్తానని హామీ ఇచ్చారు . పినపాక నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కొరకై బూర్గంపహాడ్ మండలంలో విశేష కృషి చేస్తానని తన ఆకాంక్షను తెలియజేశారు. ఈ సందర్భంగా అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ సహచర జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రతి రైతు పిఎం కిసాన్ పథకంలో ఈ కేవైసీ చేయించుకోవాలి

**..కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర**



**నేలకొండపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్):** ప్రతి రైతు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకంలో ఈ కేవైసీ చేయించుకోవాలని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పీఎం కిసాన్ పథకంలో ఎన్పిసిఐ మ్యాపింగ్ కొరకు పోస్ట్ ఆఫీస్ ఖాతా ఓపెన్ చేసి ఎన్పిసిఐ ఆధార్ లింక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి రైతు ఈ కేవైసీ చేయించాలన్నారు. ప్రతి గ్రామంలో పీఎం కిసాన్ పథకంలో ఆధార్ సీడింగ్ కూడా చేయించి రైతులకు పిఎం కిసాన్ పథకంలో నగదు జమ చేసేందుకు ఈ కేవైసీ, ఎన్పిసిఐ ఆధార్ లింక్, ఆధార్ సీడింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి అరుణకుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి ఉదయ్ కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## డిజిటల్ పేమెంట్ సౌకర్యాల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించండి

**ఏడిఈ ఎం .అనురాధ**

**మధిర, అక్టోబర్ 17(మనం న్యూస్):** డిజిటల్ పేమెంట్స్ సౌకర్యాల ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించవలసినదిగా మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం. అనురాధ ఓ ప్రకటనలో కోరారు. సమయం వృధా కాకుండా తక్షణం మీ సర్వీస్ నెంబర్ కలిగిన అకౌంట్ కి జమ అయ్యేవిధంగా సులభతరమైన పద్ధతిలో ఫోన్ పే, గూగుల్ పే, టి వాలెట్, అమెజాన్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, ఆన్లైన్ నెట్వర్కింగ్ ద్వారా పూర్తి పారదర్శకతతో, భద్రతతో పాటు మీ సర్వీస్ నెంబర్ కలిగిన ఎకౌంటుకు వెంటనే జమ అవుతుందని తెలిపారు. వినియోగదారులందరూ మీ విద్యుత్ బిల్లును ఇకపై డిజిటల్ విధానం ద్వారా చెల్లింపులు జరిపి మీ సమయాన్ని ఆదా చేసుకోవాలని కోరారు.



# అమ్ముడు పోయే వాళ్ళని ఓడించండి...

## ...ప్రజల కోసం పనిచేసే సిపిఎం ను గెలిపించండి ... సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు



**చర్ల,అక్టోబర్ 17(మనం న్యూస్)ః** పదవుల కోసం డబ్బు కోసం అమ్ముడుపోయే నాయకులను ఓడించాలని నిరంతరం ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కుర్నపల్లి,బోధ నెల్లి పంచాయతీలో వివిధ గ్రామాల్లో పార్టీ నాయకులు పర్యటించి గ్రూప్ మీటింగ్ లు నిర్వహించారు ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను సరుకుల్లాగా మార్చుతున్నారని డబ్బు సంచుల తోటి కొనుగోలు చేయాలని తపన తప్ప వారికి ప్రజాసేవ అనే లక్ష్యం లేదని పేర్కొన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చిన వ్యాపారస్తులే నేడు భద్రాచలం నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిగా గెలవాలని అనేక రకాల వక్రమార్గాలను అనుసరిస్తున్నారని అటువంటి వాటన్నింటినీ ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజల రోజు వారి కష్టసుఖాల్లో అండగా ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని పదేళ్ల పదవులు అనుభవించిన బి.ఆర్.ఎస్ నాయకులు ఇప్పుడు గ్రామాల్లోకి వచ్చి అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని సిపిఎం విమర్శించింది. భద్రాచలం ప్రతిపక్షంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం తో పోరాడి నిధులు సాధించలేకపోయాడని పేర్కొన్నారు. సిపిఎం ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించడంలో సఫలం అయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచటం అందుకు అనుగుణంగా నిధులు సాధించడంలో సిపిఎం ప్రజా ప్రతినిధులు ఆదర్శవంతంగా వ్యవహరించారని అందుకే మళ్ళీ సిపిఎం అభ్యర్థిని నియోజకవర్గంలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న సిపిఎం ను గెలిపించాలని కోరారు. పుటకొక పార్టీ మారుతూ ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా పార్టీలు మారే నాయకులు డబ్బు కోసం పదవి కోసం అమ్ముడుపోయే నాయకులు వల్ల నియోజకవర్గం యొక్క ప్రతిష్ట దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఓట్లు వేసిన ప్రజలను నియోజకవర్గ అభివృద్ధిని వారి స్వార్థం కోసం అమ్ముకుంటున్న నాయకులను ఓటమి అనే ఆయుధం ద్వారా ఓడించాలని సిపిఎం ను గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల నాయకులు సాంబశివరావు, సోడి నాగేశ్వరరావు, కుర్నపల్లి మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు కనితి నరసయ్య, బోధనెల్లి సర్పంచ్ మడివి సంధ్య, బందెల చంటి, సురేందర్, ఇర్పా సర్వేశ్వరరావు, మడివి నాగేష్, వర్ష, రాజు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ వాసిరెడ్డి రామనాథంను మర్యాద పూర్వకంగా కలిసిన మల్లు నందిని

**మధిర, అక్టోబర్ 17(మనం న్యూస్)ః** మధిర పట్టణంలో ప్రముఖులను నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క, మల్లు సూర్య విక్రమాదిత్య మంగళవారం కలిసి తమ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాల్సిందిగా కోరారు. దీనిలోని భాగంగా మధిర పట్టణ సీనియర్ వైద్యులు, తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదాలు పొందారు. అలాగే మధిర పట్టణ ప్రముఖులు కాకరపర్తి శీను, ఆకృతి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్, టివి రెడ్డి, దేవిశెట్టి రంగా రావు, యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్, మండల



ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, ఆదిములం శ్రీనివాసరావు,షైక్ షన్ను, మొదలగువారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ తగిన వసతులను కల్పిస్తా

## ... మధిర ఎమ్మెల్యేగా గెలిపించండి .. బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు





**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్)** : నా గెలుపుతో మధిర మరింత అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు స్విమ్మింగ్ సభ్యులందరితో కలిసి సందర్భంలో అన్నారు. అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ అసోసియేషన్ కి కావలసిన వసతులు కల్పించవలసిందిగా లింగాల లింగాల కమల్ రాజును కోరారు .సానుకూలంగా స్పందించిన లింగాల కమల్ రాజు ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వెంటనే మీ అసోసియేషన్ కి కావాల్సిన వసతులు తప్పకుండా ఏర్పాటు జరిగేలా చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, ఆవుల సంతోష్ కుమార్, చుక్క రాంబాబు, బజాజ్ సాంబిరెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఊటుకూరు భాస్కరరావు, వేముల నవీన్ కుమార్, వేముల ఆంజనేయులు, మేడ గోపీనాథ్,తూములూరు రాజా, కస్తాల సతీష్, కళ్యాణపు పున్నయ్య, వట్టే సైదులు, మార్త శ్రీనివాసరావు, కడం వెంకటేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, గండూరి రాంబాబు, కేవిఎస్ఆర్, అమరనేని నవీన్, ఏలూరు దుర్గాప్రసాద్, సుమంత్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కేంద్ర మంత్రి పర్యటన

## బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ



**మధిర, అక్టోబర్ 17(మనం న్యూస్)ః** ఈ నెల 19న గురువారం నాడు మధిర లో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రివర్యులు ఎ నారాయణ స్వామి, ఆంధ్రప్రదేశ్ సంఘటన ప్రధాన కార్యదర్శి, మధుకర్ జి పర్యటించనున్నారని బిజెపి జిల్లా నాయకులు గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులతో సమావేశంలో పాల్గొంటారని, బూత్ కమిటీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరువమాళ్ళపల్లి విజయరాజు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్యామ్ రాదోడ్,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు, తాళ్లూరి సురేష్, మాన్ కి బాత్ అసెంబ్లీ కోర్డినేటర్ రామయోగేశ్వరరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, చింతకాని యువమోర్చ అధ్యక్షులు, కొండా గోపి, రాము, సుమంత్, రవిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా 50 వేల నగదు అందజేత



**మధిర, అక్టోబర్ 17(మనం న్యూస్):** మధిర మండలం సిద్ధినేనిగూడెం సొసైటీ పరిధిలో నాగవరప్పాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఇటీవల మరణించాడు. రైతు వెంకటేశ్వర్లు మరణించడంతో రైతు బీమా 50వేల రూపాయల నగదును నామిని గా ఉన్న అతని భార్యకు అందజేశారు సిద్ధినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి,వైస్ చైర్మన్ తాటి సురేష్ యాదవ్.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కృష్ణారెడ్డి, మేనేజర్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన.. నవీన్ బాబు ఆర్మీ..



**కరకగూడెం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** పినపాక శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు ఆదేశాల మేరకు చొప్పాల గ్రామపంచాయతీలోని నిరుద్యోగ కుటుంబంతో చనిపోయిన తోలం నరేష్, గిద్దె.ఎల్లమ్మ,మెంతిని మౌనిక,పద్మపూరం గ్రామనికి చెందిన చర్ప.జితేందర్ అనారోగ్యాలతో మరణించడంతో వారి కుటుంబాలకు దశాదినకర్మలకు 150 కేజీల బియ్యాన్ని బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ నవీన్ బాబు వారి కుటుంబాలను పరామర్శించి బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య గౌడ్ పార్టీ నాయకులు నవీన్ బాబు ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ఐదు రోజుల క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్):** ఖమ్మం యస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో 5 రోజుల ఎ.డబ్ల్యు.యస్. క్లౌడ్ కంప్యూటింగ్ పై శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీలో క్లౌడ్ కంప్యూటింగ్ ఎక్కువ ట్రెండ్ అవుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ ఐదు రోజుల పాటు విద్యార్థులకు క్లౌడ్ టెక్నాలజీపై అవగాహన కల్పిస్తామన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్బా జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థుల కోసం కావలసిన అత్యాధునిక సాంకేతిక శిక్షణలు యాజమాన్యం నుండి నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.టాస్క్ ట్రైనర్ యస్. హేమంత్ కృష్ణ మాట్లాడుతూ టాస్క్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్టిఫీషియల్, రోబొటిక్స్ పాటు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు టాస్క్ సిద్దంగా ఉందని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులందరికి ఎ.డబ్ల్యు.యస్. నుండి డిజిటల్ సర్టిఫికెట్లు అందచేస్తామని తెలిపారు.'కళాశాల ప్రిన్సిపల్ డ్బా జి. రాజ్కుమార్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణలు నిర్వహిస్తున్న టాస్క్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యాజమాన్యం శిక్షణ ఇచ్చిన ప్రతినిధులను ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ హేమంత్ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ అమిత్ బింధాజ్ ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డ్బా యన్. శ్రీనివాసరావు టి.పి.ఒ.లు. యన్. సవిత, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి పొందిన తర్వాతనే ప్రచార సామాగ్రి ముద్రించాలి

**– ఎం సి ఎం సి నోడల్ అధికారి శ్రీనివాసరావు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి):** అనుమతి పొందిన తర్వాతనే ప్రచార సామాగ్రి ముద్రించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి, ఎం సి ఎం సి నోడల్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని మీడియా కేంద్రంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో ఎన్నికల ప్రక్రియలో బాగంగా ప్రచారం కొరకు ముద్రించే కరపత్రాలు, పోస్టర్స్ తదితర అంశాలలో తీసుకోవాల్సిన అనుమతులపై ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంగం నియమ నిబంధనలు మేరకు ప్రతి ముద్రణకు తప్పనిసరిగా అనుమతి పొందాలని చెప్పారు. ఎన్నికల ప్రచారానికి వినియోగించే కరపత్రాలు, పోస్టర్లు వంటి ప్రతి ప్రచార సామగ్రిని ముద్రణకు ముందుగా భారత ఎన్నికల సంఘం నిబంధనలు సెక్షన్ 127 ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రచురణకు ఇద్దరు వ్యక్తుల డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పారు. ముద్రించే ప్రతిపై ముద్రణ సంస్థ పేరు, సెల్ నెంబర్. ముద్రించిన కాపీల సంఖ్య, ప్రచురణ కర్త పేరు తెలియచేయాలని చెప్పారు. అనుమతులు లేకుండా ప్రచార ప్రతులు ముద్రణ చేస్తే ఎన్నికల సంగం నియమాల ప్రకారం చర్యలుంటాయని స్పష్టంచేశారు. అదే విధంగా ఎన్నికల ప్రచారంకై ముద్రించే ముద్రణలలో వివాదాస్పద వాఖ్యలు కానీ, ఇతరులను కించపరిచే అంశాలు, మత, కులాల ప్రస్తావన ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు. ప్రచారానికి వినియోగించే ముందు 4 ప్రతులను అందచేయాలని చెప్పారు. అనుమతి పొందిన తర్వాతనే ప్రచారంలో వినియోగించుకోవాలన్నారు. ముద్రణలో క్లెయిము కొరకు బిల్లులు సాధారణ పేపర్ పై ఇవ్వరాదని, సంస్థ బిల్ పై మాత్రమే ఇవ్వాలని 20 వేలు దాటితే ఎన్నికల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుండి చెల్లింపులు చేయాలని చెప్పారు. నిబంధనలు పాటించని వారికి 2 వేలు జరిగినమానాతో పాటు 6 నెలల జైలు శిక్ష, రెండు అమలు చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం ఎన్నికల వ్యయ నియంత్రణ అధికారి, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు ప్రింటర్స్ పాటించాల్సిన నియమాలపై వివరించారు.ఈ సమావేశంలో ప్రింటర్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# మదన్ లాల్ గెలుపును ఆపలేరు

...వైరాతో సహా అన్ని సీట్లు మావే
...=సమిష్టిగా ముందుకు కదలాలి
...ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** ఎవరెన్ని మాయ, మోసపు మాటలు మాట్లాడినా వైరా తో సహా ఖమ్మం జిల్లాలోని అన్ని సీట్లను బీఆర్ఎస్ పార్టీ గెల్చుకోబోతుందని వైరా నియోజకవర్గ ఇంచార్జి , బీఆర్ఎస్లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగిన వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎన్నికల సమన్వయ కమిటీల సమావేశంలో నామ మాట్లాడారు. అందరం సమిష్టిగా కదలి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. చిన్న చిన్న విషయాలు పక్కకు పెట్టి, అంతా సమన్వయం, ఐకమైత్యంగా ముందుకు కదులుదామని అన్నారు. పటిష్టమైన నాయకత్వం, బలముందని, రాత్రీమ్బవళ్లు కష్టించి సీరియస్ గా పనిచేస్తే మదన్ లాల్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్ళు జరిగిన అభివృద్ధిని ఇంటింటికి తీసికెళ్లి



విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. బ్రహ్మాండంగా తెచ్చి న వ్యానిఫెస్టో ను విశదీకరించాలన్నారు. వైరాలో మంచి మెజార్టీ తెచ్చుకుంటేనే మనందరి గౌరవం నిలబడుతుందన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం అయ్యేది కేసీఆరేనని అన్నారు. సమన్వయ , బూత్ కమిటీలు రూట్ మ్యాపు లు సిద్ధం చేసుకొని ఎన్నికల కురుక్షేత్రం లోకి దూసుకుపోవాలన్నారు.వైరా గెలిచి, సీఎం కేసీఆర్ కు కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే రాములు నాయక్, అభ్యర్థి మదన్ లాల్ అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెట్పీటీసీ లు, పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.లక్షా 28 వేల నగదు పట్టివేత



**కరకగూడెం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని తాటిగూడెం గ్రామం సమీపంలోని ఆర్ అండ్ బి రహదారిపై కరకగూడెం ఎస్ఐ రాజారామ్, ఫ్లయింగ్ స్కాడ్ టీం (ఎప్ఎస్టీ) ఇన్చార్జి ప్రశాంత్ వాహనాలను తనిఖీ చేస్తున్న సందర్భంలో ఒక ఆటోలోని ఎటువంటి ఆధారాలు లేకుండా రఘునాథపాలెం గ్రామానికి చెందిన చందా నరసమ్మ అనే మహిళ వద్ద ఉన్న 1,28,000 రూపాయలను వారు స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశించి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక మహిళ వద్ద ఉన్న 1,28,000 రూపాయలను స్వాధీనపరచుకొని ఫ్లైఇంగ్ స్కార్డ్ టీమ్ కి అప్పజెప్పి కట్టి నగదుకు రషీద్ ఇచ్చామని, సరైన ఆధారాలు ఆమె తీసుకొస్తే ఆ నగదును ఆమెకు అందజేస్తామని తెలిపారు. అలాగే మండలంలోని ఎవరైనా ప్రజలు ఎన్నికల సమయంలో ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదును తీసుకెళ్లినట్లు అయితే ఆ నగదును మా తనిఖీలు పట్టుబడితే సీజ్ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేయింగ్ స్కాడ్ టీం సిబ్బంది పుల్లందాస్,కిషోర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు



**కల్లూరు, అక్టోబర్ 17( మనం న్యూస్):** నవంబర్ ఒకటో తేదీన కల్లూరులోని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగ సభకు హెలిప్యాడ్ స్థలాన్ని బిఆర్ఎస్ నేతలు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తిరువూరు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి గల మారుతి నగర్ లో సుమారుగా 50 ఎకరాల విస్తీర్ణంలో సభ స్థలాన్ని పరిశీలించి పక్కనే ఉన్న స్థలంలో కెసిఆర్ హెలికాప్టర్ దిగడం కోసం హెలిప్యాడ్ స్థలాన్ని పోలీస్ అధికారులు సి ఐ హనోక్, స్థానిక ఎస్సై రఘు, మండల ఎంపీపీ బీరవల్లి రఘు , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మండల బిఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచమల్ల నాగేశ్వరరావు , అజ్మీర జమలయ్య, మూర్ధాల పిచ్చిరెడ్డి, మాంచల కృష్ణ, ఇనపనూరి మోహనరావు, మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## కావ్య హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ కావ్యచంద్ కి ఫర్సఫ్ బిరుదు



**ఖమ్మం, అక్టోబర్ 17జ(మనం న్యూస్):** కావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి కి ఉత్తమ విద్యను అభ్యసించి కావ్య హాస్పిటల్స్ ఖమ్మం ద్వారా ఎంతో మంది కి అత్యాధునిక వైద్యం అందిస్తునందుకు కాను యూకే లండన్లోని రాయల్ సొసైటీ ఫర్ పబ్లిక్ హెల్త్ వారు (ఎఫ్ఆర్ఎస్‌పిహెచ్) ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఫర్ పబ్లిక్ హెల్త్ బిరుదును ఇచ్చి సత్కరించింది. ఇండియా లో చాల తక్కువ మంది కి ఇ బిరుదు దక్కడం విశేషం . ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి , ప్రసూన పారుపల్లి వసిబ్బంధి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .

# 20న బతుకమ్మ ఫ్యామిలీ డే - ప్రధాన వేడుకలు

– ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు
– జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్సి బసవయ్య



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 18వ తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయంలో, అదే విధంగా అక్టోబర్ 20వ తేదీన కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ ఫంక్షన్ నిర్వహణ ఏర్పాట్లను జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్సి కె బసవయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్సి కే బసవయ్య మాట్లాడుతూ, తెలంగాణలో అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 18వ తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయంలో, అదే విధంగా అక్టోబర్ 20వ తేదీన కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ ప్రధాన వేడుకలు మరియు ఫ్యామిలీ డే నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ ప్రధాన వేడుకలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలియజేసారు. తదుపరి తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సెక్యూరిటి, సివిల్, ఎలెక్ట్రికల్, ట్రాన్స్ పోర్ట్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పాల్గొనే ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, బతుకమ్మ పండుగను ఘనంగా సంప్రదాయ పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి బసవయ్యతో పాటు ఏజిఎం పర్సనల్ శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈ అండ్ ఎం) రాజీవ్ కుమార్, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, తదీతరులు పాల్గొన్నారు.

# కార్మికుల డిమాండ్లను రాజకీయ పార్టీలు మేనిఫెస్టో చేర్చాలి : సిఐటియు



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 17(మనం న్యూస్):** రాష్ట్ర జనాభాలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని సంఘటితంగా కార్మికులు అసంఘటితంగా కార్మికులు ఉద్యోగుల మిగతా సమస్యలను పరిష్కారం కోసం ఆయా పార్టీలో తమ మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం స్కీం వర్కర్ల జనరల్ బాడీ సమావేశం జలగం నగర్ లో స్కీం వర్కర్ల నాయకులు జనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ 73వ షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ జీవోలను సవరించడం విడుదలైన ఐదు జీవోలకు గెజిట్ జారీ చేయడం కనీస వేతనం 26,000 అమలు ఎప్పటిలోగా చేస్తామనే విషయాన్ని పార్టీలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వివిధ శాఖలలో సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెర్మనెంట్ పైన స్పష్టత ఇవ్వాలని సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని దాని అమలుకు రాష్ట్ర ప్రభుత్వ పిఆర్సి 30% కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ ఉద్యోగాలు తో సమానంగా ఐఆర్ ఇవ్వడం అంశాలు పొందపరచాలని కోరారు.స్కీమ్ వర్కర్ల గుర్తించాలని సామాజిక భద్రత కల్పించాలని చట్టాల అమలు చేస్తే నిర్ణయం ప్రకటించాలని స్థానిక సంస్థలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచడం ఉద్యోగ భద్రత కల్పించడం ఇలాంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏలు గ్రామపంచాయతీ వర్కర్లు ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు ఏర్పాటు చేయాలని ఈ విషయాలన్నీ తమ మేనిఫెస్టోలు చేర్చాలని లేని పక్షంలో త్వరలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో కార్మికుల సత్తా ఏమిటో చూపెడతామని హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి భాగ్య గాందెమ్మ జయమ్మ కరుణ రాధమ్మ అరుణ స్వరూప రమాదేవి భద్రమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

... ఓటు ప్రాధాన్యత, వినియోగంపై నినాదాలు
... బతుకమ్మల వద్ద ప్లకార్డులు ప్రదర్శన
.... హాజరైన కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** మంగళవారం నూతన కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు వినూత్నంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో స్వీప్ కార్యక్రమం ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగం పై నినాదాలు, ప్లే కార్డులు బతుకమ్మల వద్ద ప్రదర్శిస్తూ, ఓటు కు సంబంధించి పాటలు పాడుతూ కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, సీడీపీవోలు బతుకమ్మ ఆడారు. వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశమంతా పండుగలా వస్తున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. సి విజిల్ యాప్ పై పెద్దఎత్తున ప్రచారం చేపట్టి, యువత, విద్యావంతుల్లో అవగాహన కల్పించాలని, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం కల్గించాలని కలెక్టర్ తెలిపారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, డిడబ్ల్యూఓ సుమ, డిఆర్డీఓ విద్యాచందన, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరికలు



**ఖమ్మం :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఏన్కూరు మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా సక్రు నాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, చింతనబోయిన సీతారాములు, బిసి సెల్ మండల అధ్యక్షులు దేశిని గణేష్, ధరావత్ నరేష్, బూరుగడ్డ రామారావు, సాయికుమార్, కాకాటి యోహాన్, ఆడపా అవినాష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా నియోజకవర్గ నాయకురాలు బాణోత్ విజయబాయి, గిద్దగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, కర్ణం ప్రసాద్, ఇండ్ల కృష్ణయ్య, శోభన్ నాయక్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్ కు చెందిన పలువురు మహిళలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా బానోత్ రాముడు



**కల్లూరు, అక్టోబర్ 17( మనం న్యూస్):** కల్లూరు నుండి ఊటుకూరు వరకు వెళ్లే మధిర రోడ్డు ఆటో యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. 95 మంది సభ్యులు గల మదిర రోడ్డు ఆటో యూనియన్ లో 80 మంది సభ్యులు ఎన్నికలో పాల్గొనగా భానోత్ రాముడు 56 ఓట్లతో 34 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి పై విజయం సాధించి మధిర రోడ్డు నూతన ఆటో యూనియన్ అధ్యక్షులుగా బానోత్ రాముడు ఎన్నికయ్యారు. మండలంలోని వాచ్యనాయక్ తండాకు చెందిన భానోత్ రాముడు నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ఆటో యూనియన్ సభ్యులు, వాచ్యనాయక్ తండ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బానోతు రాముడు మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులు నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు అన్నివేళలా ఆటో యూనియన్ సభ్యులకు అండగా ఉంటానని యూనియన్ సంబంధమైన సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ సభ్యులతో కలిసి పరిష్కార దిశగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పరాయి నాయకులు మాకొద్దు
### మా నాయకుడే మాకు ముద్దు
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య



**కూసుమంచి, అక్టోబర్ 17(మనం న్యూస్):** పాలేరు ప్రజల ఆత్మాభిమానానికి వెలకట్టడం కోసం అక్రమ సంపాదన మూటలెత్తుకుని కొందరు నాయకులు ప్రజల వద్దకు వస్తున్నారని వారి పట్లగా జాగ్రత్తగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య హెచ్చరించారు. విషపు నవ్వులు చిందించుకుంటు వివిధ పార్టీల నాయకులు ప్రజల వద్దకు వస్తున్నారు, ఆస్కార్ అవార్డుకు మించిన నటనలతో ప్రజలను మిస్మరైజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, పాలేరు ప్రజలారా ఒక్కసారి ఆలోచన చేయండి....మన ప్రాంతానికి, మన సంస్కృతికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు కావాలా ? లేక మన ప్రాంతంలో పుట్టి, మన ప్రాంతంలో పెరిగి, మనలో ఒకడై, మన కోసం, మన నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పస్తుపడుతూ, మన కష్ట సుఖాల్లో తోడుగా వుండే మన మనిషి కందాల ఉపేందర్ రెడ్డి లాంటి మానవతావాధి కావాలా ఆలోచించాలని కోరారు. ఆదమరచి అలాంటి వ్యక్తులకు అవకాశం ఇచ్చారో మనల్ని, మన ఆత్మాభిమానాన్ని వాళ్ళ పదవుల కోసం, వాళ్ళ వ్యాపారం కోసం నిస్సిగ్గుగా విపణి వీధిలో అమ్మకానికి పెడతారని తెలిపారు. దైవ సమానులైన కందాల ఉపేందర్ రెడ్డి వెనుకాల ప్రజలందరూ ఉండి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# నా బలం ప్రజలు.. కార్యకర్తలే..

## ...24వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** ఖమ్మంలో నా బలం.. నా ప్రజలు, నా కార్యకర్తలే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఎవరెన్ని నీచ రాజకీయాలు చేసినా.. ఎంత మంది కట్టప్పలు వచ్చినా చివరికి గెలిచేది బాహుబలి అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలకు అన్ని తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలి.. ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఎవరు మనకు అందుబాటులో ఉంటారు అన్న విషయం ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. ఎవరెన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు నాతోనే ఉన్నారన్న విషయం మీరు ప్రజల్లోకి వెళ్ళినప్పుడు మీకే తెలుస్తుంది.. నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు విజయం వచ్చింది అంటే అది ప్రజలపై పై ఉన్న నమ్మకంతోనే వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని, ఇక ముందు రావని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం కరెంట్ ఉండెనా.. రోడ్లు ఉన్నాయా.. ఇంటింటికీ త్రాగునీరు ఉన్నాయా.. మురికికూపం తప్ప ఏముంది ఖమ్మంలో..ఇవ్వాళ ఎలా ఉంది ఖమ్మం.. చెప్పాలన్నారు.ఒకప్పుడు ఇదే ఖమ్మం నగరంలో త్రాగునీటి కోసం రోడ్ల మీద నల్లాల వద్ద మహిళలు కొట్టుకున్న సంఘటనలు మార్చిపోయారా.. మహిళలు మీరే చెప్పాలి ఇది వాస్తవమే నా కదా..? అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం పదవులు అనుభవించి, ఒకరి పై ఇంకొకరు కొట్టుకోవడం తప్ప ఎం చేశారు మీరు..? ఖమ్మంను అంటి పెట్టుకొని ప్రజలకు కావాల్సిన ఒక్కో పని ఒక్కోక్కటిగా చేసుకుంటూ వచ్చినం కాబట్టే నేడు ఇంత అభివృద్ధి జరిగింది అన్నారు. ఇంటింటికీ త్రాగు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఖమ్మం నగరంలో 24 ఓవర్ హెడ్ ట్యాంక్ లు నిర్మాణం చేశామన్నారు .నా కార్యకర్తలను ఇబ్బందులు పెట్టినా.. వారి జోలికి వచ్చినా మూల్యం చెల్లించుకుకుంటావ్ జాగ్రత్త.. అని హెచ్చరించారు. 24వ డివిజన్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ రెహమాన్, సెక్రటరీ గోలి రామారావు మాట్లాడుతూ.. డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరిన దరిమిలా వారితో మాకేం సంబంధం లేదని, కేవలం స్వార్థ ప్రయోజనాలు నెరవేరలేదు అన్న నెపంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీద బురదజల్లి వెళ్ళిపోయారే తప్ప మేమంతా అజయ్ అన్నతోనే ఉన్నామని వివరించారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో తామంతా కలిసి కట్టుగా బిఆర్ఎస్ పార్టీతోనే ఉంటామని స్పష్టం చేశారు. నాడు కార్పొరేటర్ అభ్యర్థి గా ప్రకటించిన నాటి నుండి మా రెక్కల కష్టం మీద ఇంటింటికీ వెళ్ళి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలిపించుకున్నామని వివరించారు. మేమందరం కలిసికట్టుగా పని చేస్తేనే ఆయన కార్పొరేటర్ గా గెలిచాడు.. పోయింది వ్యక్తి మాత్రమే.. పార్టీ ఎక్కడికి పోలేదని క్యాడర్ మొత్తం అజయ్ అన్న వెంటే ఉన్నామన్నారు. ఇక్కడ అనేక పనులు, పైరవీలు చేసుకుని, స్వలాభం పొంది జారుకున్న వ్యక్తి ని డివిజన్ లో ప్రజలు నమ్మబోరని అన్నారు. శ్రమ మాది.. కార్పొరేటర్ హోదా తనది... బిఆర్ ఎస్ పేరు చెప్పుకుని గెలిచిన వ్యక్తి నేడు అదే ప్రజల ముందు తల ఎత్తుకుని తిరగగలడా..? రానున్న ఎన్నికల్లో గత మెజారిటీ కంటే అధిక మెజారిటీని ఇచ్చి ఇక్కడ అజయ్ అన్న ను గెలిపించుకుం టామని హామీ ఇచ్చారు. డివిజన్ నాయకుడు పిల్లి విజయ్ పాల్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పారా ఉదయ్ కుమార్, అమరాగాని వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, మక్బూల్, పల్లా రోజ్ లీన, నాయకుడు మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్‌ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కడారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రెటరీ చందు, నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రెటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రటరీ అమీర్ పాషా తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ...రిటర్నింగ్ అధికారుల సమావేశంలో కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** ఎన్నికల సంబంధ ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, ఇవిఎం కమీషనింగ్ కేంద్రాల సన్నద్ధంపై సమీక్ష నిర్వహించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఇవిఎం లు నియోజకవర్గాలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం లను భద్రపర్చడానికి అన్ని భద్రతా చర్యలు పాటిస్తూ, స్ట్రాంగ్ రూంలు సిద్ధం చేసుకోవాలన్నారు. నామినేషన్ల విత్ డ్రాయల్ ప్రక్రియ పూర్తవగానే, ఇవిఎం ల కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియ సందర్భంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పీవో, ఏపీవో ల శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 28 నుండి నియోజకవర్గ స్థాయిలో చేపట్టాలన్నారు. శిక్షణా కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు వంద శాతం ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్గివుండాలని, ప్రతి దశలో, ప్రతి ప్రక్రియపై హ్యాండ్స్ ఆన్ అనుభవం కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో

# ఘనంగా దేవి నవరాత్రి మహోత్సవాలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 17 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం సారపాక ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరత్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మండపంలో కుంకుమార్చన అష్టోత్రము , వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవా సమితి వారు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో అమ్మవారి దేవి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాల సహకార పరపతి సంఘం రైతులకు రుణమాఫీ



**దమ్మపేట, అక్టోబర్ 17(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో విశాల సహకార పరపతి సంఘం (సొసైటీ) నందు మొత్తం 3353 సభ్యులు గాను 591 సభ్యులకు 16276613/- రుణమాఫీ అయిందని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు తెలియజేశారు. రుణమాఫీ వచ్చిన సభ్యులు 591 మంది వారిభూమి పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ కార్యాలయంలో సమర్పించి వారికి వచ్చిన రుణమాఫీ మొత్తము తిరిగి పొందాలని తలెఇపారు. అలాగే సొసైటీ నందు రైతులు కు అవసరమైన ఎరువులు, యూరియా, పొటాషు, 28 28, కంపోస్ట్ ఎరువు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17(మనం న్యూస్):**
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు త్రీవర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ ఏపి02 టిఇ 36 77 నెంబర్ గల లారీ అతివేగంగా వచ్చి పాతర్లపాడు వెళ్తున్న టిఎస్04ఇఆర్ 7714 ద్విచక్ర వాహనాన్ని వెనుక భాగంలో ఢీకొంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కూసుమంచి మండల పూరియా తండా గ్రామానికి చెందిన గుగులోతు వీరు భూక్య శ్రీను త్రీవర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో గుగులోతు వీరుకి రెండు కాళ్లు తొలగించగా భూక్య శ్రీనుకి గాయాలు కావటంతో చికిత్స అందిస్తున్నారు. గుగులోతు వీరు భూక్య శ్రీను పాతర్లపాడు గ్రామంలో కౌలుకి వ్యవసాయ భూమి తీసుకొని సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం జరగటం వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని ఎస్ఐ వరాల శ్రీనివాస్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దసరా ఉత్సవాలు మిషన్ హై స్కూల్ గ్రౌండ్ లోనే నిర్వహించాలి

**అనాదిగా వస్తున్న ఆచారాన్ని భ్రష్టు పట్టించవద్దు**

**ఇల్లందు పట్టణ పరిధిలో ఏక్తా హౌస్ లో దసరా ఎక్కడ నిర్వహించాలి ప్రజాభి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన మడత వెంకట్ గౌడ్**

**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలోని మడత వెంకట్ గౌడ్ ఏక్తా హౌస్ లో మంగళవారం దసరా ఉత్సవాలు ఎక్కడ నిర్వహించాలి అనే అంశంపై మడత వెంకట్ గౌడ్ ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి అశేష ప్రజానీకం పాల్గొన్నారు. వీరితోపాటు నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని కనకదుర్గమాత మాలాధారణ చేసుకున్న కనకదుర్గమ్మ భక్తులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ మైసూర్ తర్వాత మినీ మైసూర్ గా పేరు పొందిన ప్రాంతంగా ఇల్లందుకు పేరు ఉందని అటువంటి గ్రౌండ్ను చేతులారా వదిలేసి పక్కనే ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్ను మరొకరికి కట్టబెట్టి తాము శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నాం కానీ పరిస్థితులు అనుకూలించక మరో గ్రౌండ్ లో ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత సంవత్సరం నిర్వహించిన దసరా ఉత్సవాలలో పాల్గొనడానికి విచ్చేస్తున్న ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అయినా ఎటువంటి చర్యలు చేపట్టగా పోగా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తూ దసరా ఉత్సవాలను మరో గ్రౌండ్లో నిర్వహించడానికి చర్యలు చేపట్టడాన్ని తీవ్రస్థాయిలో ఖండించారు. ఇల్లందులో దసరా ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా కుల మతాలకతీతంగా ఆనందోచాల నడుమ అత్యంత కన్నుల పండుగగా రమణీయంగా కొనసాగించబడతాయన్నారు. ఇల్లందులో జరిగే ఈ కార్యక్రమానికి భాగ్యనగరం విజయవాడ అని కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి భక్తులు రావడం విశేషం అటువంటి కార్యక్రమాన్ని బ్రస్టు పట్టించడమే కాకుండా మీనమేషాలు లెక్కించడం సరైన విధానం కాదని హితవు పలికారు. నవరాత్రి



మహోత్సవం అంటే సాక్షాత్తు ఆ కనకదుర్గ మాత కార్యక్రమాన్ని హేళన చేసినట్టేనని మీ పోకడ ఇలానే ఉంటే ఆశక్తి మాత కోపాగ్నిలో శిక్షింపబడతారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే. తో పాటు ఖమ్మం ఎంపీ. మౌబాద్ ఎంపీ. జిల్లా మంత్రివర్యుల .తో పాటు సంబంధిత శాఖా పరమైన అధికారులతో చర్చలు జరిపిన జమ్మి ఉత్సవాలను మిషన్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ప్రజా సాక్షిగా మడత వెంకట్ గౌడ్ అధికారులను రాజకీయ నాయకులను పాలకవర్గాన్ని కోరారు.

# ఘనంగా నానబియ్యం బతుకమ్మ

**నవరాత్రి సంబరాల్లో ప్రతి ఆడపడుచు పాల్గొనాలి .. సర్పంచ్ యాతాకుల లక్ష్మి**



**నేలకొండపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం సదాశివ పురం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ యాతాకులలక్ష్మి ఆధ్వర్యం లో ఆశ్వయుజ మాసంలో నాలుగో రోజున నానబియ్యం బతుకమ్మ పిలుస్తారు. నానబెట్టిన బియ్యం ను పాలు, బెల్లంతో కలిపి ఉడికించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. రంగురంగుల పూలతో అద్దిన బతుకమ్మ, పసుపు ముద్ద గౌరమ్మ, మన మట్టి పండుగ బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఆడపడుచులు అందరూ కలిసి బతుకమ్మ ఆడి కోలాట, నృత్యాల తో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో సదాశివపురం గ్రామ ఆడపడుచులు ,వార్డు మెంబర్లు జిల్లపల్లి జ్యోతి, కొమ్మురాణి, జిల్లపల్లి స్వాతి ,ధనలక్ష్మి , చిన్న అప్పయ్య ,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నా : భూక్యా స్రవంతి



**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని నియోజకవర్గ నాయకురాలు భూక్యా స్రవంతి తెలిపారు. ఇల్లందు ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ టేకులపల్లి నివాసిని, చదువుకున్న వ్యక్తిని, నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించిన మహిళగా తాతల తండ్రుల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నామని, ఈ దఫా జరిగే ఎన్నికల్లో పోటీలో ఉనన్నాని తెలిపారు. ఇల్లందు శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ యజమానురాలుగా నియోజకవర్గ పరిధిలో ఇంటింటికి ముఖ పరిచయం ఉందని, అందరి అవసరాలను గుర్తించిన మహిళగా నియోజవర్గ ప్రజలందరికీ సుపరిచరితరాలినని తెలిపారు. గత 24 సంవత్సరాలుగా ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ కి తమ సేవలను అందిస్తూన్నాని,అందుకే టికెట్ ఆశిస్తున్నాని తెలిపారు. హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దు..

**జిల్లా మలేరియా సహాయ వైద్యాధికారి గొంది వెంకటేశ్వర్లు..**

**కరకగూడెం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ప్రభుత్వ వైద్యశాలను జిల్లా సహాయ మలేరియా వైద్యాధికారి గొంది వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. వైద్యశాలలో రికార్డులను పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యంపై ప్రభుత్వ వైద్యాధికారి దుర్గాభవాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్ఎంపి క్లినిక్లను పరిశీలించి ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయద్దని తెలిపారు. ఆర్ఎంపి వైద్యశాలలో ఉన్న డెంగ్యూ, మలేరియా, రోగులను తక్షణమే ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు వైద్యశాలలో మెరుగైన ఆర్ఎంపీల వద్దకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఆయన కోరారు. మితిమీరి వైద్యం చేస్తూ ఆర్ఎంపీలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మలేరియా, డెంగ్యూ లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు పంపాలని ఆర్ఎంపి వైద్యులను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దుర్గాభవాని వైద్య సిబ్బంది కృష్ణ, నరసింహారావు, పద్మ ,శ్రీను ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు రంగయ్య మృతి

**– నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 17(మనం న్యూస్):** మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు ఉప్పుగుండ్ల రంగయ్య(80) అనారోగ్యంతో ఇంటివద్ద మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు ,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి నాయక్, పగిళ్ల వీరభద్రం ,జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య , సర్పంచ్ ఉప్పుగండ్ల వెంకటనారాయణ , మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, గ్రామ శాఖ కార్యదర్శి ఆరంపుల కొరవి వీరయ్య, స్థానిక నాయకులు సైదులు , శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

డీఎస్పీ అబ్దుల్ రహమాన్

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా తమ ఓటు హక్కులను వినియోగించుకోవాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మంగళవారం అన్నపురెడ్డిపల్లి సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు ఎన్నికల ప్రచారం చేసుకోవాలని, మీ గ్రామంలో గాని మీ వీధిలో గాని ఆ రాజకీయ పార్టీ నాయకులు డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే పోలీస్ శాఖ లేదా 100 కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ షాహీన ,పోలీసులు జాన్



పాషా, మురళి కృష్ణ,భాస్కర్,తదితరులు మండల వివిధ పార్టీలనాయకులు ,ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు ప్రజలు తదితరులు

# మున్నూరు కాపులకు దక్కని గౌరవం....

**రాష్ట్ర, నియోజకవర్గాల్లో బలమైన ఓట్ బ్యాంక్**

**గుర్తించని రాజకీయ పార్టీలు**

**భద్రాచలంలో పార్టీ మారనున్న నాయకులు**

**భద్రాచలం ,అక్టోబర్ 17 (మనం న్యూస్):** మొదటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్ర విభజన సమయం నుంచి కానీ మున్నూరు కాపులను ఆయా పార్టీలు ఓట్ బ్యాంక్ రాజకీయంగా వాడుకుంటున్నాయి తప్ప, వారిని రాజకీయంలో ఉన్నత స్థానాలకు చేరేందుకు ఏ పార్టీ అవకాశం కల్పించడం లేదు. పథకాల పేరు చెప్పి మున్నూరు కాపులను ఆకర్షించుతూ, ఓట్ బ్యాంక్ రాజకీయం చేస్తున్న ప్రధాన పార్టీలు. మున్నూరు కాపులను అధికారంలో ఒక్క పావుగా వాడుకుంటున్నారు . వారికి రాజ్యాధికారం ఇవ్వకుండా మభ్యపెడుతూ తమ స్వలాభం కోసం మున్నూరు కాపుల్లో వర్గాలుగా విభజిస్తూ, తమ రాజకీయ క్రీడను ప్రారంభిస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. వారిని ప్రధాన ప్రతిపక్షాలు ఓట్ రాజకీయంగా వాడుకున్నాయి తప్ప వారికి ఎటువంటి ఉన్నత పదవులు ఇవ్వటం లేదు. భద్రాచలం నియోజకవర్గం లో ప్రతి మండలంలో మున్నూరు కాపుల ఓటు బ్యాంకు బలంగా ఉంది. మున్నూరు కాపులు ఓటుతోనే గతంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన అభ్యర్థులు అనేక సందర్భాల్లో చెప్పడం కోసమెరుపు. భద్రాచలం నియోజకవర్గంలోని ప్రధాన పార్టీలు వచ్చే ఎన్నికల్లో మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని, ఆ సామాజిక వర్గం నాయకులు ,కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.

# మాతృభూమి కోసం పోరాటం చేయడం తీవ్రవాదం కాదు

**ఏఐపీఎస్ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుబ్బారావు గడల భాస్కరరావు....**



**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మాతృభూమి కోసం పోరాటం చేయడం తీవ్రవాదం కాదని, పాలస్తీనా పౌరులు చేస్తున్న యుద్ధాన్ని తీవ్రవాదంగా చేయడం సరైనది కాదని ప్రపంచ శాంతి సంఘీభావ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుబ్బారావు గడల భాస్కర రావు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ సెంటర్లో పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాన్ని వెంటనే నివారించాలంటూ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ యుద్ధానికి సంబంధించి ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకొని శాంతి ద్వారా యుద్ధాన్ని నివారించాలని కోరారు. ఇజ్రాయిల్ చేస్తున్న ఆగడాలను ఐక్యరాజ్యసమితి ఎందుకు చూస్తూ ఊరుకుంటుందని వారన్నారు. పౌర సమాజం మీద యుద్ధం చేయడం సరైనది కాదని ఇజ్రాయిల్ సైన్యాలు వెనక్కి రావాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై విక్రం, ఎర్ర శ్రీనివాసరావు, ఎం ఏ జబ్బర్, షేక్ బషీరుద్దీన్, మెరుగు సత్యనారాయణ, ఎం ఏ ఖయ్యూం, అఫ్రోజ్ సమీనా, ఎస్.కె.వి.ఎ. మీరా, నవీన్ రెడ్డి, సిపిఐ నాయకులు పోటు కళావతి, సీతామాలక్ష్మి, మేకల శ్రీనివాస్, శివరామకృష్ణ, రాము, సుబ్బారావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట చెరువు కబ్జా

## కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

**పాల్వంచ, అక్టోబర్ 17 ( మనం న్యూస్):** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోనే ఎర్రగుంట చెరువును చంద్ర వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కబ్జా చేసి పట్టేదార్ పాస్ పుస్తకాలు పుట్టించి దర్జాగా రైతుబందు పొందుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పేర్కొన్నారు. పాల్వంచలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ పూర్తి వివరాలు తెలిపారు. వారి కథనం మేరకు... 75 సంవత్సరాల క్రితం సీతారాం సెట్, జమాలపురం గోపాలరావు అనే వ్యక్తులు వారి వ్యవసాయ అవుసరాలు నిమిత్తం 16 ఎకరాల్లో చెరువు ఏర్పాటు చేశారు. కాలక్రమేణా ఆ చెరువుక్రింద ఉన్న భూములను సీతారాం సిట్ బంజరు ఎర్రగుంట రైతులు కొనుగోలు చేశారు. 'ఇంటి స్థలాలు కూడా వారివద్దనే కొనుగోలు చేసి ఊరు ఏర్పాటు చేసుకొకున్నారు. ఊరు పేరు కూడా సీతారాం సెట్ కాగా కాలక్రమేణా ఆ చెరువు నీటి రంగు ఆధారం చేసుకొని ఎర్రగుంట అని వ్యవహరిస్తున్నరు. వ్యవసాయంజీవనాధారం చేసుకొన్నారు. ఊరు మొత్తం పాడి రైతులుగా వున్నారు. అన్నిటికీ ఆ చెరువే ఆధారం. అలాంటి చెరువును తెలంగాణ ఉద్యమం పేరు మీదా ఉద్యమకారుడి అవుతారం ఎత్తిన చంద్ర వెంకటేశ్వర్లు అను వ్యక్తి సీతారాం సెట్ మనుమలను అ భూమి వారసులుగా చూపించి అప్పటి రెవిన్యూ అధికారులకు లంచాలిచ్చి ఉద్యమం పెరు మీదా బెదిరించి పట్టేదార్ పాసు పుస్తకాలు పొందాడు. 2015 నుండి ఆ చెరువులో పంట వేయడం ప్రారంభించారు. దానిని గ్రామస్థులు అడ్డుకోగా తాను నక్సలైట్ ను చంపుతాను, మీ ఇంటి స్థలాలు, ఇళ్లు కూడా నా పేరుమీదే ఉన్నాయని బెదిరిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. అక్కడ ఒకరిద్దరు దళితులను అడ్డం పెట్టుకొని ప్రతిదానికి వారిని అడ్డం పెడుతున్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగ దేశం ప్రభుత్వ హాయంలో రెండుసార్లు పనికి ఆహార పథకం క్రింద చెరువు పూడిక తీపించడం జరిగింది. దానికి సంబందించిన రికార్డులు ఇరిగేషన్ వారి వద్ద ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువు పూడిక తీతకు 20 లక్షలు మంజూరు కాగా అది పట్టాభూమి అని చూపించి, అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే తో వాటిని రద్దు చేపించాడు. దుర్మార్గంగా చెరువు కట్టవరకు పెన్షింగ్ వేసి పశువులను కూడా చెరువులోకి పోకుండా అడ్డుకొన్నాడు. అప్పుడు సిపిఎం ఆధ్వర్యంలో అక్కడి రైతులు పెన్సింగ్ కూలగొట్టారు. చెరువు అలుగును నాశనం చేసి నీరు నిల్వలేకుండా చేసి 150 ఎకరాల పంట ఎండిపోయేటట్లు చేసాడు.



వీటన్నిటి పై అనేక సార్లు అక్కడి రైతులు సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో, కలెక్టర్, ఇరిగేషన్ ఆఫీసుల ముందు ధర్నా చేసే వినతిపత్రాలు అందించారు. పట్టాలు రద్దు చేయమని గత కలెక్టర్ అనుదీప్ చెప్పినప్పటికీ రద్దుకాలేదు. ఇరిగేషన్ అధికారులు ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారించి హద్దులు పెడతామని చెప్పి ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. అలుగు నిర్మాణం చేయలేదు. రైతులు నీటి నిల్వ కోసం అలుగును పూడ్చే ప్రయత్నం చేయగా అడ్డుకొని రైతులపై హత్య ప్రయత్నం కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారు. అక్కడి దళిత రైతుల భూములను దొంగ రిజిస్ట్రేషన్లు చేపించుకొన్ని వారి భూములు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నాడు. గడ్డం ప్రసాద్, గడ్డం రమేష్ అనే దళితులు 18 సంవత్సరాల క్రితం కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేసుకొన్న భూములను కూడా కబ్జా చేయడానికి శెట్టి ఏసు అను వ్యక్తి ద్వారా వారిపై దాడులు చేపించి వారిని భూముల్లోకి పోకుండా అడ్డుకొంటున్నాడు. ఇవన్నీ అధికార పార్టీ.. లంచగొండి అధికారుల అండతో చేస్తున్నాడు. తిరిగి నాలుగు రోజుల క్రితం చెరువును దున్నడానికి ప్రయత్నించగా అక్కడి పాడి రైతులు, మహిళలు అడ్డుకోగా వారిపై దుర్భాషలాడి తన బండిని తనే పగులగొట్టుకొని బండిని నాశనం చేశారని ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులపై కేసు పెట్టాడు. వీటన్నింటిపై కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని కబ్జాదారుడిపై క్రిమినల్ చర్యలు తీసుకొని అక్రమ పట్టాలు రద్దు చేసి వాటిపై పొందిన రైతు బంధు, రోడ్డు విస్తరణ పనులు ద్వారా భూమి కోల్పోయామని పొందిన డబ్బులు మొత్తం రికవరీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నాయకులు దొడ్డా రవికుమార్ , మహిళా నాయకురాలు జ్యోతి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రజల చూపు కాంగ్రెస్ వైపు....

## పదేళ్లలో 400 కి గ్యాస్ ఇవ్వాలని అనిపించలేదా-ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి ఏవి కేసీఆర్‌కు భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య ప్రశ్న

**భద్రాచలం, అక్టోబర్ 17( మనం న్యూస్):** రాష్ట్ర ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య పేర్కొన్నారు. భద్రాచలంలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన ఆరు హామీలకు ఆకర్షితులై భద్రాచలం శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ₹పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బలబద్రి మణికంఠ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపాదేవి,శిల్ప లు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా సుందరయ్య నగర్ కాలనీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు ఇచ్చే ఆరు హామీల గురించి వారికి వివరించారు. దీంతో వారు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చలేక పోయిందన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి 3016 లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో చివరి ప్రాంతమైన భద్రాచలానికి తీవ్రమైన అన్యాయం చేశారని, ఆంధ్రాలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి అభివృద్ధి చేయాలని అసెంబ్లీ సాక్షిగా కోరితే ఆ విషయాన్ని కేసీఆర్ పెడచెవిన పెట్టారని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల



ఏలుబడిలో భద్రాచలం ప్రాంతం ఒక పదేళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. భద్రాచలనికి జరిగిన అన్యాయాన్ని గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతరేల రవికుమార్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,శిలం రామ్మోహన్ రెడ్డి,కుంద వరపు శ్యామ్,రాగం సుధాకర్,మహిళా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే వసీమ, ఎస్.కె హసీనాపాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎన్నికైన యువకునికి సన్మానం

## నరెడ్ల ప్రశాంతను యువత ఆదర్శంగా తీసుకోవాలి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య

**ఆళ్లపల్లి, అక్టోబర్ 17 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఉద్యోగలలో మండల కేంద్రానికి చెందిన నారెడ్ల ప్రశాంత్ ఎంపిక కాగ అతనిని మంగళవారం



సిపిఐ పార్టీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశాంత్ తల్లిదండ్రులు నరేడ్ల శ్రీను-విజయ దంపతులకు బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలోని యువత ప్రశాంత్ ని ఆదర్శంగా తీసుకుని ముందు రోజులలో ఉద్యోగాలు సంపాదించి మండలానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నరేడ్ల రాంబాబు, వార్డు సభ్యులు రేసు సురేందర్, బోడకుంట బిక్ష, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూనిస్, మండల నాయకులు గుంతోజు శివ, శ్రీరామ సమ్మయ్య, నరేంద్ర కృష్ణయ్య బురుగడ్డ వెంకన్న, నరెడ్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు సిరి నోముల శ్రీనివాస్, సత్యమోజు మధు,నిట్ట ఆబి తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో అపశృతి

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



**పాల్వంచ, అక్టోబర్ 17 (మనం న్యూస్):** సోములగూడెం చెక్ డ్యాం వద్ద ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బానోతు ఈశ్వర్ అనే విద్యార్థి నీట మునిగి మృతి చెందాడు. దసరా పండుగ సెలవులు ఇచ్చిన నేపథ్యంలో హాస్టల్ నుంచి వచ్చిన విద్యార్థి మృత్యువు పాలయ్యాడు. వీరు నాయక్ తండా కు చెందిన విద్యార్థిగా గుర్తించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**ఏన్కూరు, అక్టోబర్ 17(మనం న్యూస్):** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోనున్న పోలింగ్ కేంద్రాలను వైరా నియోజకవర్గ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం మండలంలో రూట్ నెంబర్ 9లో గల



నూకలంపాడు, గార్లఒడ్డు, మేడేపల్లి, నాచారం, ఒంటిగుడిసె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం పరిసరాలను ఆయన పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు వంటి వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిపై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల కోడ్ ను పకడ్బంధీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్.శేషగిరిరావు, ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, ఏవో ఏ.నరసింహారావు, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్):** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలో ని బుర్హాన్ పురం ప్రాంతం లో గల మేకల సంఘయ్య వీధి లో మండపం వద్ద మంగళ వారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ



సీనియర్ నాయకులు, ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అతిధి గా హాజరై ప్రారంభించారు. తొలుత ఆయన స్థానిక పెద్దలు,మండపం నిర్వాహకులతో కలిసి అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి దయ అందరి పై ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్ లో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మేకల రామయ్య,మేకల భార్గవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలంతా బందిపోట్లే

**– పార్టీ మార్పులపై పువ్వాడ కు మాట్లాడే అర్హత లేదు**
**– మీ పరిపాలన నచ్చకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు**
**– జిల్లాలో మీ ఓటమి ఖాయం : డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఫైర్**



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** అసలైన బంధి పోటు దొంగలు బిఆర్ఎస్ పార్టీ నాయకులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత రెండు మూడు రోజుల నుండి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బంది పోటు దొంగల్లా వచ్చి పార్టీ మార్పులు చేపిస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి పువ్వాడ అజయ్ కుమార్ కు లేదని హితవు పలికారు. అధికార పార్టీలో ఉండి కూడా ప్రతిపక్ష పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారంటే రాష్ట్రంలో ఉన్న రాచరిక పాలన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని తెలిపారు. పార్టీ మార్పులపై మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. పార్టీ మారేవాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఏ ఆశ చూపడం లేదని కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని పార్టీలోకి వస్తున్నారని అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ మమతా రోడ్డులో రెండు డివైడర్లు నాలుగు బల్బులు పెట్టి అభివృద్ధి చేశామని జబ్బలు చరుచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఖమ్మం అభివృద్ధి వాన వస్తే వల వల గాలి వస్తే గలగల అన్నట్టు ఉందని హితవు పలికారు. పువ్వాడ అజయ్ కుమార్ ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు మాని జిల్లాకు నువ్వేం చేసావో చెప్పాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ఆరుగారెంటీలపై బీఆర్ఎస్ అధిష్టానం అవాకులు చవాకులు పేలుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి ప్రచారం చేయడం బీఆర్ఎస్ కు ఆనవాయితీ అయిందని అన్నారు. కాంగ్రెస్ ను విమర్శించే ముందు కేటీఆర్, కవిత, హరీష్ రావు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు భారీగా పెరిగాయని రానున్న 20 రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేటర్లతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రమాణాలు చేపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అయినా కూడా కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగారెంటీలతో టిఆర్ఎస్ కాకావికలం అవుతుందని తెలిపారు.రైతు భరోసా, మహాలక్ష్మి, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ప్రతి పంటకు మద్దతు ధర, యువత కోసం విద్యా భరోసా, 2లక్షల ఉద్యోగాల భర్తీ, చేయూత పతకం, మహిళలకు ఉచిత ప్రయాణం హామీలతో కాంగ్రెస్ పై ప్రజలకు ఆదరణ పెరిగిందని ఖచ్చితంగా తెలంగాణలో ఎర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రి దీన్ని చూసి తట్టుకోలేక ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడగటానికి భయపడుతున్నారని, కులానికి ఒక బంధు పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నారు.జిల్లాలో ఎంతమంది బిసి జనాభా వుంది, ఎంతమందికి బిసి రుణాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇక నైనా పిచ్చి ప్రేలాపనలు మాని తాను చేసింది ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నగర కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని ఎంతోమంది ప్రజా నాయకులను తయారుచేసిన పార్టీ కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుందని ఒక కుటుంబం చేతులో తెలంగాణ బందీగా ఉందని స్పష్టం చేశారు. ఈ రాచరిక వ్యవస్థను అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. పువ్వాడ అజయ్ పువ్వాడ బ్రాండ్ మీద గెలవలేదని చేతి గుర్తు బ్రాండ్ మీద గెలిచి విర్రవీగుతున్నాడని విమర్శించారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ... జిల్లాలో పువ్వాడ అజయ్ కు మించిన గజదొంగ ఇంక ఎవరూ లేరని, ప్రభుత్వ యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకొని ఆయన చేయని అక్రమాలు లేవని ఆరోపించారు. జిల్లా నుండి పువ్వాడ అజయ్ ను, తెలంగాణ రాష్ట్రం నుండి బీఆర్ఎస్ ను తరిమికొడతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం తదితర నాయకులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తుమ్మల ప్రచారం



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రముఖ విద్యా సంస్థల (నిర్మల్ హృదయ్ స్కూల్) అధిపతి వంగా సాంబశివ రెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తన సంపూర్ణ సహాయ సహకారాలు వుంటాయని చెప్పారు. ఆ తరువాత తుమ్మల నాగేశ్వరరావుకి సంబందించిన నామినేషన్ ఫీజు 10,116 రూపాయలు సాంబశివరెడ్డి సతీమణి చేతులు మీదుగా అందించి ఆశీర్వదించారు. అనంతరం ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్‌ను కలిసి చర్చలు జరిపారు.



**కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో పూజలు**
ఖమ్మం నగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న దేవిశరన్నవరాత్రులు ఉత్సవాల్లో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ ప్రముఖులను కలిశారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** నూతన కలెక్టరేట్ లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ప్రదర్శించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల వివరాలు, సంప్రదించాల్సిన నెంబర్లతో సహా ఉన్న ఫ్లెక్సీలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 72 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 343 కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, సిసి కెమెరాలు అమర్చినట్లు, అట్టి సిసి కెమెరాలను కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా పెట్టాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రంజిత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

**అభ్యర్థుల ఖర్చును పరిశీలించాలి : అకౌంటింగ్ బృందాలకు కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశం**



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో):** శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదు పై అకౌంటింగ్ బృందాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని, పారదర్శకంగా ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గానికి అభ్యర్థి ఎన్నికల ఖర్చును గరిష్ట పరిమితి రూ. 40 లక్షలుగా నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలు సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, ప్రచార ప్రకటనలు, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే వివరాలను నిషితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఖర్చుకు ఆధారాలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వీవింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్ కాల్ సెంటర్, స్టాటిటిక్ సర్వేలైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ మొదలకు బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కాల్ సూచించారు. జిల్లాలో ఇక పై ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కరపత్రాలు ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించే సమయంలో తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ఫ్లెక్సీల పై ఎవరు ముద్రిస్తున్నారో వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ప్రింట్ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు మద్యం ప్రభావం ఉండకుండా నిరంతరం నిఘా ఉండాలని, అభ్యర్థులు ఎన్నికల ఖర్చుపై అధికారులు డేగ కన్నుతో పరిశీలించాలని అన్నారు. ప్రజా ప్రాతినిధ్య 1951 ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలన, స్వీప్ నోడల్ అధికారులు బృందాలకు తమ విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏఇఓ లు, ఆడిట్ అధికారులు, అకౌంట్, వివిస్టి, వివిటి బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



పల్లె పల్లెకు ఝాన్సమ్మ 2లో



మనం మహబూబాబాద్
బుధవారం | 18 | అక్టోబర్ | 2023 | పేజీలు : 02

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ

# నెంబర్‌వన్

**తెలంగాణ వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం వచ్చింది**
**రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్**



**మహబూబాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్)ః** సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెంలగాణ నెంబర్‌వన్‌గా ఉందని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగి మహబూబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. తొలుత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయిందని, సంక్షోభం పోయి సంక్షేమం అయిందన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర సంపదను పెంచి ఆ సంపదను ప్రజలకు పంచడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల ఆదాయం పెరిగిందని, ఉపాది అవకాశాలు పెరిగి మౌళిక సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్. అన్నారు.2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే బిజెపికి కాంగ్రెస్ కు పడుతుందాని,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాలుకానీ హామీలను ఇస్తున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలనికాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారన్నారు.ఎన్నికలు రాగానే కొత్తబిచ్చగాళ్ల మాదిరిగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాలమీద పడుతున్నరని, నోరు తెరిస్తే చాలు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారుమాయమాటలు, మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నవాళ్ళను. నమ్మితే మోసపోవడం ఖాయం అని అన్నారు.ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్, ఇప్పుడు డబ్బులకు కాంగ్రెస్ పార్టీ 2లో...



## అభ్యర్థుల వివరాలను కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్ 17(మనం ప్రతినిధి):** శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదుపై అకౌంటింగ్ బృందాలకు అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఖర్చుకు ఆధారాలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వీవింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటిరింగ్ సెల్ కాల్ సెంటర్, స్టాటిటిక్ సర్వేలైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ మొదలగు బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్వో లు అలివేలు,నరసింహారావు, ఎం.సి.సి నోడల్ అధికారి నర్మద, ఎక్సైజ్ అధికారి కిరణ్, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మహబూబాబాద్, అక్టోబర్ 17(మనం ప్రతినిధి):** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెండు నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెండు నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక వసతుల కల్పనపై అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు భద్రతా సిబ్బందికి ఉద్యోగులకు అవసరమైన డ్రింకింగ్ వాటర్ విద్యుత్ సరఫరా ర్యాంపులు ఫర్నీచర్ టాయిలెట్స్ వసతుల యొక్క పనుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనకు ఏవైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ రమాదేవి,తొర్రూర్ ఆర్వో నరసింహారావు, విద్యుత్ అధికారి నరేష్, ఎన్నికల ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.



**కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌటింగ్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సలు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం కు సి.సి.ఏర్పాట్లు,భద్రత ఏర్పాట్లు,కౌంటింగ్ నిర్వహణ కు విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లు కు ప్రవేశం, బారికెడింగ్, పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లు పై చర్చించి అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 20 వ తేదీ లోగా అందజేయాలని ఆర్వోలను ఆదేశించారు.ఈ తనిఖీ లో ఆర్వో ఎల్.అలివేలు, ఎన్నికల ప్రత్యేక అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఝాన్సమ్మ

## ఝాన్సీ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు

**పెద్దవంగర, అక్టోబర్ 17(మనం న్యూస్):** గడపగడపకు ఝాన్సమ్మ కార్యక్రమంలో హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారంపాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలో చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్లు గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందన్నారు, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయాలన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసిన బయపడోద్దని, మీకు అండగా మేము ఉన్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పార్టీలకు అతీతంగా, అర్హులైన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అందజేస్తామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు, ఎమ్మెల్యే గెలిచిన తర్వాత వచ్చిన జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యనాయక్, మండల అధ్యక్షులు సురేష్, పిసిసి మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, రంగారావు, మండల సీనియర్ నాయకులు తోటకురి శ్రీవివాస్,పన్నీరు వేణు,మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్ యాదవ్, చిన్నవంగర గ్రామ ఎంపీటీసీ సభ్యులు మెట్టు సౌజన్య నగేష్, గ్రామ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారాం నాయక్, మండల సీనియర్ నాయకులు శ్యామ్, ఉపేందర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,తండ గ్రామానికి చెందిన నిఖిల్,సుమన్, రక్షన్,హరీష్,యసరపు రవి,రమేష్, భూపాల్,సంతోష్ పాల్గొన్నారు

## సీరోలు మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా షేక్ మహబూబ్ పాషా

**కురవి, అక్టోబర్ 17 (మనం న్యూస్):** సీరోలు మండలం కోత్తూరు సి గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ పాషా ను సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నియమించినట్లు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా



మాట్లాడుతూ సీరోలు మండలం లో మైనారిటీ విభాగం అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్.. జిల్లా నాయకులు బండి శ్రీనివాస్ సీరోలు మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్

**కేసముద్రం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మంగళవారం రోజున తాళ్లపూసపల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ మహబూబాద్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుప్రీంకోర్టు సూచన మేరకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని ,చట్టానికి లోబడి ఉండటం, హత్యలు,దొంగతనాలు, నేరాలు, గుడుంబా విక్రయాలు, అడవులను నరికి వేయడం, స్త్రీలపై అత్యాచారాలు, స్త్రీలను గౌరవించకపోవడం, పిల్లలను కొట్టడం, వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకోక పోవడం, వరకట్నం అడగటం, అడవిలోని జంతువులను చంపటం, ఇంకా ఇటువంటి పలు నేరాలను చేయటం ద్వారా జైలు శిక్షతోపాటు మరణ శిక్ష కూడా విధించే అవకాశాలు ఉంటుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్ తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగాహన ఉంచుకొని చట్టాన్ని గౌరవించుకున్నప్పుడే మనం బావి భారత పౌరులుగా భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లీగల్ హెడ్ కౌన్సిలర్ దాసరి నాగేశ్వరరావు,



అడ్వకేట్స్ తాటి పాముల సునీత,భూక్యా మోహన్ నాయక్, గుగులోతు సునీతలు వివిధ నేరాలపై అవగాహన కల్పించినారు. కేసముద్రం ఎస్సై కోగిల తిరుపతి పర్యవేక్షణలో గ్రామ పెద్దలు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున అవగాహన సదస్సుకు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గౌండ్ల యాదగిరి, గ్రామ కార్యదర్శి దర్గయ్య, గ్రామ వార్డ్ మెంబర్లు, డ్వాక్రా గ్రూపు మహిళలు, పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే పైన్ కట్టాల్సిందే

**మహబూబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మహబూబాబాద్ పట్టణంలో రోడ్డుపై చెత్త వేస్తే ఫైన్ కట్టాల్సిందేనని మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలో రోడ్లమీద చెత్త వేసి పరిశుభ్రత పాటించని 7 షాపులకు పురపాలక సంఘం జరిమానా విధించింది. మున్సిపల్ కమిషనర్



ప్రసన్న రాణి ఆదేశాల మేరకు అధికారులు 18000 రూపాయల జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ఇకపై పట్టణంలో షాపుల యజమానులు పరిశుభ్రత పాటించకుండా రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలి

**గార్ల, అక్టోబర్ 17( మనం న్యూస్):**ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన ఉన్నప్పుడే ప్రశాంతత ఉంటుందని అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాగార్ల మండల కేంద్రంలోని స్థానిక ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఏర్పాటు చేసిన దుర్గామాత



మండపం వద్ద మంగళవారం ఒబిలి శెట్టి లక్ష్మీనరసింహారావు విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 3వ రోజు భవాని మాతను అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో..

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ టికెట్లు అమ్ముకుంటున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లు అధికారంలోకి రావడం కలగానే మిగులుతుందన్నారు. గత సంక్షేమ పథకాలకు తోడు కొత్త పథకాలను, మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, రైతుబీమా తరహాలోనే పేదల కోసం 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా' ను అమలు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 200 ఉండేదని తెలంగాణ వచ్చాక 2016 లకు పెంచుకున్నాం అన్నారు. కొత్త మేనిఫెస్టో ప్రకారం ఏటా రూ. 500 పెంచుతూ 2028 నాటికి రూ. 5016 పెంచుతామన్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న రూ. 4016 ను ఎన్నికలు పూర్తవ్వగానే రూ. 5016 కు, తదుపరి 6016 కు పెంచుతామన్నారు. అర్హులైన మహిళలు అందరికీ నెలకు రూ. 3000 గౌరవ భృతి అందుతుంద న్నారు. రైతుబంధు రూ. 16,000 కు పెంపుదల,రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి ఇళ్ళ మంజూరు తో పాటుగా స్వంత స్థలం లేని పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామన్నారు. అగ్రవర్ణ పేదలకు ప్రతి నియోజక వర్గంలో గురుకులం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన పౌరులందరికి రూ. 15 లక్షలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష.పేదలకు రూ. 400 కే గ్యాస్ సిలిండర్ చెప్పిన పనులను కేసీఆర్ మాత్రమే చేయగలరని అన్నారు., ప్రజలు కేసీఆర్ ను మాత్రమే నమ్ముతారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రతి కార్యకర్త సైనికులు లాగా పని చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పిటిసిలు మండల అధ్యక్షులు రైతు సమన్వయ కమీటీ కోఆర్డినేటర్లు, పిఎసిఎస్ చైర్మన్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు, మండల జనరల్ సెక్రటరీలు, సింగల్ విండో డైరెక్టర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు

**గార్ల, అక్టోబర్ 17(మనం న్యూస్):** దివంగత జర్నలిస్టు షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను టీయూ డబ్ల్యూ జె (ఐజెయు) ఆధ్వర్యంలో మంగళవారం గార్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద



షోయబుల్లాఖాన్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని రోగులకు జర్నలిస్టు వజ్రం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూ జె (ఐజెయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు తోడేటి రాము, గార్ల సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి,బిఎస్పీ మండల కమిటీ అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న, ఎన్డీ నాయకుడు షఫ్ఫోద్దీన్, హరి,సంఘం సభ్యులు తాళ్ళూరి కొండల్ రావు, రూపన్ శంకర్, నేలం శ్రీనివాస్, మహ్మద్ జాన్ ఖాన్, దువ్వా సతీష్, కృష్ణ కుమార్, రవి శంకర్, మాదా శ్రీకాంత్, కె. ఈశ్వర లింగం, వజ్రం నాగేశ్వరరావు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాల పై దాడులు

**గార్ల, అక్టోబర్17(మనం న్యూస్):** గార్ల గుడుంబా స్థావరాలపై మంగళవారం దాడి చేసి గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఆంగోత్ పీరి ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 250 లీటర్ల బెల్లం పానకం, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ద్వంసం చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. గుడుంబా తయారు చేసినా అక్రమంగా నిల్వ ఉంచినా చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో సిబ్బంది శ్రీనివాస్ రాము బద్రు శ్రీను పాల్గొన్నారు.

## అమషోయబుల్లాఖాన్' స్ఫూర్తితో ఉద్యమించాలి: టియూడబ్ల్యుజె(ఐజెయు)

**మరిపెడ, అక్టోబర్ 17 (మనం న్యూస్):**తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ స్పూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా బాధ్యులు అక్తర్ పాషా పిలుపునిచ్చారు.



మంగళవారం స్థానిక ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ జయంతి కార్యక్రమం ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్తర్ పాషా మాట్లాడుతూ పెత్తనానికి వ్యతిరేకంగా నైజాం రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ షోయబ్ అక్షరమే ఆయుధంగా ప్రజలను చైతన్యం వేశారన్నారు. ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ భయపడకుండా ప్రజా చైతన్యం కోసం, హైదరాబాద్ విముక్తి కోసం అలుపెరుగని పోరు కొనసాగించారు. ప్రజాస్వామ్య కాంక్షతో పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల కోసం జర్నలిజం లోకి వచ్చి కలంతో అప్పటి పాలకులను ఉక్కిరిబిక్కిరి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లాఖాన్ నేటి తరాలకు తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గంధసిరి రవి,జిన్నా లచ్చయ్య, చంద్రశేఖర్, మచ్చ రాజేష్, గోవర్ధన్, వేణు, షానవాజ్ ,శ్రీ కుమార్,సంజీవ,సత్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.